
శ్రీ
శ్రీ ప్రొడక్షన్స్ వారి
శాంతినివాసం
రాజశ్రీ విడుదల

* తారాగణం *

- ఎ. నాగేశ్వరరావు
- రేలంగి
- నాగయ్య
- కాంతారావు
- కె. వి. యస్. శర్మ
- రమణారెడ్డి
- రాజసులోచన
- దేవిక
- కృష్ణకుమారి
- సూర్యకాంతం
- హేమలత
- మోహాన
- సురభి బాలసరస్వతి

నృత్యం - శాయి, సుబ్బు

మరియు

మాష్టర్ భీమశంకరం, మాష్టర్ బాలు

శాంతినివాసం

—)o(—

-: కథాసంగ్రహం :-

అసలేం జరిగిందంటే —

శ్రీరామమైకామైన్సు ప్రొప్రయిటర్ శ్రీరామదాసుగారు కావటానికిగొప్ప లక్షాధికారి! ముగ్గురుకొడుకులు - ఒక కూతురు! "శాంతినివాసం" అని పెద్ద బంగళా! ఏం లాభం ఇంట్లో శాంతిలేదు.... పెద్దకొడుకు రంగడు కారుయాక్సిడెంటులో పోయాడు. అతని భార్య రమణీ, కొడుకులు — రాముడు, లక్ష్మణుడు, అక్కడే వుంటున్నారు. రెండోవాడు — రాజు ఆఫీసుపని చూసుకుంటాడు. మూడోవాడు గోపి బి. ఏ. చదువుతున్నాడు. నాపేరు సింహాలు. ఆయింటికి అల్లుణ్ణి, మేనల్లుణ్ణి! మా అత్తగారు శాంతమ్మ. అమ్మో. ఆ నోటికి, చేతికి యముడైనా జడవాల్సిందే - మామయ్య ఏదీ కల్పించుకోడు.... ఆ యింటి రెండోకోడలు లక్ష్మి ఇంట్లో వాళ్ళందరినీ ఒక తాడుమీద నడిపించటానికి ప్రయత్నించే పెద్ద!

మా నాన్న పరమానందం మిలటరీ! హిందీ తప్ప తెలుగు మాట్లాడడు- మేడ కట్టంది పంపనంటుంది మా అత్త. మా నాన్న హిందీమానేసి, నేను టంన్‌గా ఎనిమిది గంటలకు రాకపోతే, కాపరానికి రానంటుంది చిట్టి — ఇది నా సంసారం.

ఈ ఇంటికి ముసలం పుట్టకముందు - ఒక రోజున అసలేం జరిగిందంటే- రాజు బొంబాయినుంచి వచ్చేటప్పుడు అందరికీ అన్నీ తెచ్చి, తనకు ఏమీ లేదని చిట్టికి కోపం, అసూయ పుట్టింది — లక్ష్మిని రాజును సాధించాలనుకుంది.

గోపీ ఇంట్లో చదువు సాగక, పార్కులో చదువుకుంటూ 'రాధ' అనే పిల్లను చూశాడు. ఆవిడ సవితితల్లి పోరుపడలేక అక్కడ ఏడుస్తుంది — వాళ్ళిద్దరికీ నేస్తం కలిసింది.

గోపీ, లక్ష్మితో తన రాధ ప్రణయం వివరిస్తుంటే, చిట్టి సమయంచూసి, రాజులో అనుమాన బీజాలు చల్లింది — రాజుకు మనసు వికలమై, అతని చిన్ననాటి స్నేహితురాలైన రాగిణి పదకు చేరుకున్నాడు.

రాధ సవతి విమల: రాజమ్మ అనే ఆవిడవల్ల శాంతమ్మ రాకాసితనం విని, రాధను ఆయింటి కోడలను చేయాలని సంకల్పించి భర్తను ఆ సంబంధం కుదుర్చి రమ్మని పంపింది. రాజమ్మవల్ల సంబంధం గురించి విన్నశాంతమ్మ, ఈ సంబంధం చేయడానికి నిశ్చయించింది. గోపీ, తనకేదో పరాయిసంబంధం చేస్తున్నారనుకొని ఈ వివాహం కుదరకుండా చెయ్యాడానికి నానాతిప్పలుపడి – పెళ్ళి నిర్ణయమైన తర్వాత, తాను యీ పెళ్లి చేసుకోనని భీష్మిస్తే, లక్ష్మి అతన్ని బెదిరించి ఒప్పించింది చిట్టి మరో పుడకవేసింది. గోపీ లక్ష్మిమాట వింటాడని, రాజుకు అనుమానం హెచ్చింది.

రాధ వేసే గోపీ చిత్రాన్ని చూసిన సవతితల్లి - గోపి, రాధతో తన పెళ్లి వృత్తాంతం చెప్పాలని వస్తే, అతన్ని మాయచేసి గదిలో బంధించింది. రాధ అతన్ని రప్పించి విడిపించింది. చివరకు వధూవరులు వారేనని తెలిసిన విమల గుండె పగిలింది – పెళ్ళినాటికి లక్ష్మికి ఆరునెలల సడలింత. అలసిపోయి రానంటే, నేను గోపీవెళ్ళి ఆమెను బలవంతాన తీసుకొచ్చాం గోపీ ఆమె మెడలో నెక్లెస్ పెట్టాడు - వారి దగ్గరితనం చూసి, రాజుకు శివమెత్తి, ఛీ అని వెళ్ళి పోయాడు. రాజు ఆత్మహత్య చేసుకునేంత హడావిడిగాపోతుంటే, రాగిణి అతన్ని రక్షించి నచ్చజెప్పింది రాజు రాగిణి తనను ప్రేమిస్తుందనుకుని ఆమెకు కానుకలు యివ్వటం సాగించాడు.

గత్యంతరంలేక, గోపీ రాధను కాపరానికి పంపమన్నాడు. తన అనుమతి లేనిది, రాధ వచ్చిందని, శాంతమ్మ ఎగిరిపడింది. గోపీ ఎదురుతిరిగాడు. మళ్ళీ గోపీని మందలించింది. లక్ష్మి, రాధకు స్త్రీ విధులన్ని చెప్పింది.

రాజు ఏదో చెప్పరాని బాధతో గింజుకుంటున్నాడని గ్రహించిందికాని, ఆవేదన అర్థంకాలేదు రాజు రాగిణిని పెళ్లాడతానని చెప్పాడు. విషయం మితి మీరుతోందని, రాగిణి లక్ష్మి దగ్గరకు వెళ్ళి నిజంచెప్పింది. ఆమె అర్థం చేసుకుని, రాగిణిని రాజును పెళ్లాడి సుఖపెట్టమందిగాని విషయంచెప్పలేదు. రాగిణి పుట్టిన రోజని తెలిసి నెక్లెస్‌కోసం యింటికి వచ్చిన రాజు అది పోయినట్లు గ్రహించి లక్ష్మి ఎవరికో యిచ్చిందని చావతన్ని పోయాడు. ఇంట్లో పెద్దకోడలు అత్తగారు పోట్లాడుకున్నారు. గోపీ రామదాసుగారి మొహనే సిగరెట్టు పొగవూదాడు. అయ

పకు శివం పెరిగి గోపీని తిట్టి, పెళ్లాన్ని కొట్టి పెద్దకోడలని ఇంటికి పంపించాడు మా చిట్టిని కొట్టబోతుంటే నేనే అడ్డం వెళ్ళి నా పెళ్లాన్ని తెచ్చేసుకున్నాను.

లక్ష్మికి బలవత్రసవం జరిగింది. రాజు ఆఫీసుడబ్బు దుర్వినియోగం చేస్తున్నాడని విని, రామదాసుగారు అతని స్థానే గోపీని నియమించాడు! రాజు ఇది విని మూటా ముల్లె సర్దుకోడానికి యింటికివచ్చి తండ్రితో పోట్లాడి, పెళ్లాన్ని చావదన్ని ఆ బిడ్డ తన బిడ్డకాదని వెళ్ళిపోయాడు. ఆ రాత్రి లక్ష్మి ఆత్మహత్య చేసుకోబోతే గోపీ అడ్డుపడి రాజును ఇంటికి తెస్తానని బయలుదేరి వెళ్లాడు. రాగిణి ఇంట్లో కలుసుకున్నాడు. రాజు గోపికి లక్ష్మికి రంకులుకట్టాడు. గోపీ ఖిన్నుడై వచ్చేశాడు. నేనూ మామయ్యా వెళ్ళాం. రాగిణి అతనిచ్చిన డబ్బంతా తిరిగి ఇచ్చేసి రాజును తీసుకుపొమ్మంది. మామయ్య ఎంత బ్రతిమాలినా రాజు రాక గోపీ లక్ష్మిమీద తన అనుమానాన్ని కక్కేశాడు. నేను రెండు వాయించి యింటికి తెచ్చేశాను. ఈలోగా గోపీ యింటికివచ్చి రాజు అన్నమాటలు తల్లితో చెప్పాడు. లక్ష్మి అది విని మెట్లమీదినుంచి దొర్లి పడిపోయింది. తరువాత అసలేం జరిగిందంటే —

తెరమీద చూడండి

★

* పాటలు *

పాట నెం. 1 రచన : సముద్రాల (జూనియర్)

రామదాసు ; పూజపాట

శ్లో॥ శ్రీరామచంద్రః శ్రితపారిజాత;
సమస్త కల్యాణ గుణాభిరామః
సీతాముఖాంభో రుహ చంచరిక
నిరంతరం మంగళమాతనోతు.

శ్రీరఘురాం । జయరఘురాం సీతా మనోభిరాం
అన్నదమ్ములా ఆదర్శమైన
ఆలూ మగలా అన్యోన్యమైన
తండ్రి మాటను నిలుపుటకైనా
ధరలో మీరే దశరథరాం ॥శ్రీ॥
వెలయునే యెడా నీ దివ్యమూర్తి
వెలిగే నాయెడ — ఆనందజ్యోతి
వెలసి మా గృహం శాంతినివాసం
సలుపవె శుభగుణ శోభితరాం ॥శ్రీ॥

పాట నెం. 2

రాజు — లక్ష్మి

రాగాల సరాగాలా - హాసాలా విలాసాలా
సాగే సంసారం హాయ్! — సుఖ జీవన సారం

లక్ష్మి : పతి పదసేవయె యోగముగా
నాతికి పతియె దైవముగా

రాజు ; సతి సౌభాగ్యాలె తన భాగ్యమనే
భావనయే పతి ధర్మముగా ॥రాగాలా॥

లక్ష్మి : మాయని ప్రేమల కాపురమే
మహిలో వెలిసిన స్వర్గముగా

రాజు । జతబాయని కూరిమి జంటగ మెలిగే
దంపతులె ఇల ధన్యులుగా ॥రాగాలా॥

పాట నెం. 3

గోపీ — రాధ

గోపి : రాధ రావే రాణీ రావే రాధ నీ కృష్ణుడు నీవే
రమ్యమైన శారదరాత్రి రాసలీల వేళయిదే ॥రాధ॥

రాధ : రార కృష్ణా రారాకృష్ణా రాధ నేనే కృష్ణుడు నీవే
రమ్యమైన శారదరాత్రి రాసలీల వేళ యిదే ॥రాధ॥

రాధ : వంపులతో సొంపమరి ఇంపొసగే యమునేటి

గోపీ ; సుందరి నీ వాలుజడే సొగసైనా ఆ యమునా

రాధ : నాటితార కోటులు వీరె నావి పున్నమ జాబిలివీడే
రాధ నేనే కృష్ణుడు నీవే ॥రాసలలీ॥

రాధ : విరిసిన పూ పొదలేవీ వీతవనిలో విభుడేగి

గోపి : వింసించే నీ కమలా వెలిగే నీ విభుడు

రాధ : మూగవోయే మానసమురళీ, మురిసి మోహన రవళీ

రాధ-గోపి ; దేవి రాధా మాధవలీలా పావనమ్ము బృందావనము
మనము రాధా కృష్ణులమేలే మధురమాయె ఈ వనము

పాట నెం. 4

రాధ

ఆశలు తీర్చవె ఓ జననీ — ఆదరముంచవె ఓ జననీ ॥ఆశలు॥
సవతి తల్లి దయ మాలినది — తండ్రిమాట ఇటు సాగనిదీ

పవలూ రేయీ వాపోవుట - నాపరమైనది యీ జగతీ ॥ఆశలు॥
శోకమైన నాలోకంలో - గోచరించె శుభరేఖలె వో

ఈ వెలుగే నా జీవనశోభ - దీవెనసేయవె ప్రేమఖనీ ॥ఆశలు॥

పద్యం - గోపి

శా॥ "లావొక్కింతయులేదు ధైర్యము లీలోలంబయ్యె
ప్రాణంబుల్ ఠావుల్ తప్పెన్ మూర్ఛవచ్చె తనువున్
డస్సెన్ శ్రమంబయ్యెడిన్ నీవేతప్ప ఇతఃపరం
బెరుగ మన్నింపన్ దగున్ దీనునిన్ రావే - ప్రేయసీ
కావవే సఖియ సంరక్షించు పారిజేశ్వరీ.

గోపి — రాధ

పాట నెం. 5

గోపి ; ఢం ఢం ఢం ఖంగారు పీకేలజే
నావంక రావేలనే చెలి నీ కింక సిగ్గేలనే

రాధ ; నో నో నో నీ జోరు తగ్గాలిగా
ఆరోజు రావాలిగా ఇక ఆపైన నీ దానగా
నో నో నో....

గోపి ; కోరి యేనాడు జతజేరి యెగతాళిగా
చేరువైనామె ఆనాడె జోడైతిమే

రాధ ; ఇంత స్నేహానికి అంత ఆరాటమా
చాలులే తమరికి యేల ఈ తొందరా ॥నో నో॥

రాధ; ఏల ఈ లీల పదిమందిలో పాటలా
పరువు మర్యాదలేలేని సయ్యాటలా

గోపి ; నీవు నా దానవై నేను నీవాడనై
నీడగా నిలిచినా చాలులే నా చెలి ॥ఢంఢం॥

పాట నెం. 6

నా ట్య గీ తం

నెలయేటి జాలులాగా చిందేసె లేడిలాగా
సరదాగా గాలిలోన తేలిపోదామా — మనమూ సోలిపోదామా!
నిన్ను జూసి నింగిలోన మబ్బునౌతానే
నిన్ను జూచి నాట్యమాడే నెమలినౌతానే
సనసన్నా జల్లై అలా నీపై రాలనా
చినుకుల్లో సంబరాన నేనాడనా ॥నెలయేటి॥

తొలి ఆమనీ దానినీ
మనమున వనమున మధురిమ విరియ ॥ఆమనీ॥
కలికీ వాలుకనుల - కులికీ వయసు కలలా

లలిత రీతుల పలికె కోయిలా! - ఆలసించే మధుగీతి ॥ఆమనీ॥

సొగనూ వలకబోనే — వగల సిరులు జూసె
వలపుపాటలా! తేనె మాటలా! — వలలువేసే యలతేటి ॥ఆమనీ॥

పాట నెం. 7

సితార్ — పాట

సాకి : తుషార శీతల సరోవరాన — అనంత నీరవ నిశీదిలోన
ఈ కలువ నిరీక్షణా - నీకొరకే రాజా వెన్నెలరాజా!
కలనైనా నీ వలపే - కలవరమందైనా నీ తలపే
కలువ మిటారపు కమ్మని కలలు — కళలూ కాంతులు నీ కొరకేలే

చెలి ఆరాధన సాధన నీవే — జిలిబిలిరాజా జాలి తలచరా ॥కలనైనా॥
కనుల మనోరథ మాధురి దాచే - కానుక చేసే వేళకు కాచే

వాడే రేకుల వీడని మమతల - వేడుచు నీకై వేచి నిలచెరా ॥కలనైనా॥

గోపి — పద్యము లు

యు క్తి — భ క్తి — శ క్తి

తే. గీ. మగని ప్రాణంబు, అత్తమామలకు చూపు
వరులు గైకొన్న రాజ్యము వైభవమ్ము
ముద్దుపాపలు వరముగా పొందగలిగె
వెలది సావిత్రి తన యుక్తివలనగాదె !

తే. గీ. నిండుకొలువున కీడిచి నీచమతులు
వలువ లూడిచి తలవంపు సలుప నెంచ
ప్రజలు కీర్తింప పరువు కాపాడు కొనియె
కలికి ద్రౌపది తన భక్తి కతనగాదె !

తే. గీ. దుష్టదానవ విద్రోహ దుఃఖభార
వివశమై విలపించెడు విశ్వమందు
రాక్షసుల ద్రుంచి శాంతిని రక్షచేసి
కాళిమాత తనశక్తి కతనకాదె !

లక్ష్మి — పద్యము

కం. నడవడి యొప్పక యుండిన
కడు నిర్దయుడైన పతియె గతియును
తన కెక్కుడు బంధుండును ప్రియుడును
పడతులకున్ పరమగురుడు వరదేవతయున్.

పాట నెం. 8

నరసింహాలు - చిట్టి

నరసింహాలు ; చక్కనిదాన చిక్కనిదాన ఇంత అలుకేనా
చిట్టి :   నీ మాయలన్నీ చాలించునాతోనా

నరసింహాలు : పోతా పోతా నంటే నే నే పోతానే
ఎనిమిది గంటల షరతుపోయింది నిన్నటితోనే

చిట్టి : తమరినాన్నా హై హై విడువలేదే

నరసింహాలు : చక్కనిదాన చిక్కనిదానా యింకా అలుకేనా

చిట్టి : నీ మాయలన్నీ చాలించు నాతోనా
అమ్మగారి ఇంటా మా నాన్నతోటి తంట
అత్తగారి ఇంటా హై హై పోరంటా

నరసింహాలు : జతిగా ఉంటే ఏ తంటా లేదంటా ॥ చక్కని ॥

పాట నెం. 9

పాట - అందరూ

శ్రీ రఘురాం జయరఘురాం
సీతా మనోభిరాం
శ్రీ రఘురాం జయ రఘురాం
సీతా మనోభిరాం

* సాంకేతిక నిపుణులు *

మాటలు, పాటలు : సముద్రాల జూనియర్

ఛాయాగ్రహణ దర్శకత్వం : కమల్ ఘోష్

ఛాయాగ్రహణం : జె. సత్యనారాయణ

సౌండ్ రికార్డింగ్ : ఎస్. కె. రామన్

సంగీతం : ఘంటసాల

నృత్యం : పసుమర్తి

మేకప్ పీతాంబరం అండ్ భద్రయ్య

కళ ; అణ్ణామలై

ఎడిటింగ్ : శంకర్ అండ్ సి. హరిరావు

ప్రొడక్షన్ మేనేజరు : పి. వి. గోపాలకృష్ణ

అసిస్టెంట్ డైరెక్టర్ : సి. ఆర్. మాధవరెడ్డి

అసోసియేటెడ్ డైరెక్టర్ : యం. మల్లిఖార్జునరావు

డైరెక్టర్ : సి. యస్. రావు

స్టూడియో : విజయా, వాహిని, నెప్ట్యూన్.

నిర్మాతలు :

సుందర్‌లాల్ నహతా, టి. అశ్వద్ధనారాయణ